క్లుప్తంగా...

మున్సిపల్ కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలి



మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మకు వినతి పత్రం

శంషాబాద్: మున్సిపల్ కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలంటూ కార్మిక సంఘం నాయకులు సోమవారం మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మ, కమిషనర్ భోగీశ్వర్లుకు వినతి పత్రం అందజేశారు. కార్మికులను శాశ్వత ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. కార్మికులందరికీ డబుల్ బెడ్ రూం ఇళ్లను అందజేయాలన్నారు. మంగళవారం ఇందిరాపార్కు వద్ద జరిగే ధర్నా కార్యక్రమానికి కార్మికులు పెద్ద ఎత్తున తరలివెళ్లనున్నట్లు తెలిపారు.

ఈసీ నది వాగులో కొట్టుకుపోయి ఆవు మృతి



ఆర్థిక సాయం అందజేస్తున్న డిప్యూటీ మేయర్ రాజేందర్‌రెడ్డి, కార్పొరేటర్

బండ్లగూడ: హిమాయత్‌సాగర్ వరద గేట్లను ఎలాంటి సమాచారం లేకుండా ఎత్తడంతో ఈసీ నది వాగు వరదనీటి ప్రవాహానికి ఓ ఆవు కొట్టుకొనిపోయి మృతి చెందింది. వివరాల ప్రకారం బండ్లగూడ జాగీరు మున్సిపల్ కిస్మత్‌పూర్‌కు చెందిన బండారి మహేష్‌యాదవ్ ఆవును పెంచుకుంటున్నాడు. ఈసీ నది వాగులో వరద నీటి ప్రవాహానికి కొట్టుకుపోయి మృతి చెంది. ఆవు కళేబరం సోమవారం ఉదయం కనిపించడంతో బండారి మహేష్‌యాదవ్ కుటుంబసభ్యులు ఘటన స్థలానికి చేరుకోని విలపించారు. విషయం తెలుసుకున్న బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కిస్మత్‌పూర్ కార్పొరేటర్ నిఖిల సంగారెడ్డి, డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి బాధితుడికి రూ.21 వేల సాయం అందజేశారు.

ప్రజలు ఆరోగ్యంపై జాగ్రత్త వహించాలి



మహిళలకు ఆరోగ్య కార్డు అందజేస్తున్న కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి

శంషాబాద్ రూరల్: ప్రజలు ఆరోగ్యంపై జాగ్రత్త వహించాలని కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన ‘తోకల ఆరోగ్య రథం’లో భాగంగా ముచ్చింతల్‌లో సోమవారం ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ప్రజల ఆరోగ్యం కోసం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. యాంత్రిక జీవన విధానంతో వ్యాధుల బారిన పడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచు సుజాత చంద్రయ్య, బీజేపీ మండల అధ్యక్షుడు చిటికెల వెంకటయ్య, నాయకులు పెంటయ్య, లక్ష్మయ్య, నందు, సిద్దేశ్వర్‌గౌడ్, రవీందర్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

పేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ



నిత్యావసర సరుకులను అందిస్తున్న సంస్థ ప్రతినిధులు

మణికొండ: మనకు ఉన్న దాంట్లో కొంత లేని వారికి ఇస్తే ఎంతో తృప్తి కలుగుతుందనే ఉద్దేశంతో తమ సంస్థ తరఫున వీలైనంత మందికి ప్రతినెలా నిత్యావసరాలను అందజేస్తున్నామని స్మైల్ ఆల్వేస్ ఫౌండేషన్ డైరెక్టర్ సుధామనుడు పేర్కొన్నారు. సోమవారం నార్సింగి మున్సిపాలిటీ, కోకాపేట శాంతినగర్, సబితానగర్ కాలనీల్లో నివసిస్తున్న 250 మంది పేదలకు 15 రోజులకు సరిపడా నిత్యావసరాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మనతో పాటు సమాజంలో జీవిస్తున్న ఎంతో మంది తినటానికి సరైన తిండి లేక ఎంతో ఇబ్బంది పడుతున్నారన్నారు. అలాంటి వారిని గుర్తించి తమవంతు సహకారం అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు సైలస్ పార్కర్, నరంజన కుమారి, అచ్చిత కుమారి తదితరులు పాల్గొన్నారు.



నారమ్స్‌లో ..

మహాత్ముడి బాటలో నడుద్దాం

అహింసను ఆయుధంగా చేసుకొని ఆంగ్లేయుల కబంధ హస్తాల్లోంచి మనదేశానికి విముక్తి కలిగించిన జాతిపిత మహాత్మాగాంధీకి పలువురు నివాళులర్పించారు. గాంధీ జయంతి సందర్భంగా సోమవారం రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని పలుచోట్ల కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్ముడు దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ప్రతి ఒక్కరూ గాంధీ బాటలో నడవాలని ప్రతిజ్ఞ చేశారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

– రాజేంద్రనగర్ జోన్ బృందం



మహత్మగాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న శ్రీనివాస సేవ సమితి చైర్మన్ సాయి మలిక్



బుద్వేల్‌లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న స్థానికులు



కొండా లక్ష్మణ్ ఉద్యాన వణ విశ్వవిద్యాలయంలో..



నివాళులర్పిస్తున్న మేయర్ మహేందర్‌గౌడ్ తదితరులు



బుర్జుగడ్డ తండాలో ..



బుక్ విడుదల చేస్తున్న మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్



నార్సింగిలో .. కాంగ్రెస్ నాయకుడు జ్ఞానేశ్వర్, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు



అలకాపూర్ ఎంజీ పార్కులో..



నార్సింగిలో.. వాసవీ క్లబ్ మణికొండ నాయకులు



పుప్పాలగూడలో..



నవజ్యోతి యూత్ క్లబ్ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న స్థానికులు



అత్తాపూర్ డివిజన్ హైదర్‌గూడలో..



నివాళులర్పిస్తున్న యూత్ కాంగ్రెస్ నాయకులు

హే గాంధీ.. మా మొర వినండి

మణికొండ: గత కొన్ని రోజులుగా తమ డిమాండ్‌ల సాధనలో భాగంగా సమ్మె బాట పట్టినా ప్రభుత్వాలు పట్టించుకోవటం లేదు.. కాస్త మీరైనా మా మొర వినండి అంటూ నార్సింగిలోని మహాత్మా గాంధీ విగ్రహానికి అంగన్‌వాడీ టీచర్‌లు, వర్కర్‌లు, ఆశా వర్కర్‌లు సోమవారం వినతిపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా గండిపేట మండల అంగన్‌వాడీ టీచర్‌ల సంఘం అధ్యక్షురాలు సుధారాణి, సీఐటీయూ మండల కన్వీనర్ డి. ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ.. మంత్రి సత్యవతి రాథోడ్ ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని, తమను క్రమబద్ధీకరించాలని, ఉద్యోగ భద్రత, కనీస జీతాలు, భీమా, ఈఎస్ఐ సౌకర్యాలను కల్పించాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్‌లను సాధించే వరకు తమ పోరాటాలను సాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్‌లు, వర్కర్‌లు, ఆశా వర్కర్‌లు పాల్గొన్నారు.



నార్సింగిలో గాంధీ విగ్రహానికి వినతిపత్రం ఇస్తున్న అంగన్‌వాడీ టీచర్‌లు, వర్కర్‌లు

వంద రోజుల్లో హామీలను నెరవేరుస్తాం

మణికొండ: పేదలకు మేలు జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతో ఉందని, ఇటీవల పార్టీ అధిష్టానం రాష్ట్రంలో అధికారంలోకి వస్తే అమలు చేసే పథకాలను వంద రోజుల్లో అమలు చేస్తామని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యుడు బి. జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అన్నారు. సోమవారం నుంచి నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో ఆయన హాథ్ సే హాథ్ జోడో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఉదయం నార్సింగి చౌరస్తాలో మహాత్మాగాంధీ విగ్రహానికి నివాళులర్పించి మంచిరేవుల గ్రామంలో పార్టీ జెండాను ఆవిష్కరించి ఇందిరమ్మ కాలనీ నుంచి కార్యక్రమాన్ని ప్రారంభించి సాయంత్రానికి గండిపేటకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ వెళ్లి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే యువత, మహిళలు, రైతులకు అమలు చేసే పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదలకు అనేక సంక్షేమ పథకాలు గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అందాయన్నారు. ఇంటింటికీ వెళ్తే గతంలో కాంగ్రెస్ పాలనకు, ప్రస్తుత బీఆర్ఎస్ ప్రభుత్వాలకు ఉన్న తేడాను వారే వివరిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నార్సింగి మున్సిపాలిటీ అధ్యక్షుడు అశోక్‌యాదవ్, కౌన్సిలర్‌లు నరేష్, ఉషారాణి, అమరేందర్‌రెడ్డి, మైలారం నాగపూర్ణ శ్రీనివాస్, మాజీ సర్పంచ్‌లు గండయ్య, యాదగిరి, అశోక్, నాయకులు డి.కిరణ్, నరేష్, విజయ్, వెంకటేశ్వర్‌రెడ్డి, దశరథ, రేఖాదేవి, వినోద్‌కుమార్, ప్రణయ్ పాల్గొన్నారు.



మంచిరేవులలో హాథ్ సే హాథ్ జోడో కార్యక్రమాన్ని ప్రారంభించిన జ్ఞానేశ్వర్

ఆర్యవైశ్యులు సంఘటిత శక్తిగా మారాలి

శంషాబాద్: ఆర్యవైశ్యులు సంఘటిత శక్తిగా మారాలని వక్తలు పేర్కొన్నారు. ఆర్యవైశ్య మండల నూతన కార్యకవర్గ ప్రమాణస్వీకారం సోమవారం వెంకటేశ్వర ఆలయంలో జరిగింది. ఆర్థిక, రాజకీయ, సామాజిక సాధికారత సాధించే దిశగా ముందుకెళ్లాల్సిన అవసరముందని ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకుడు ఆర్. గణేష్‌గుప్తా సూచించారు. ప్రమాణ స్వీకారంలో శంషాబాద్ మండల అధ్యక్షుడు చింతల నందకిశోర్ గుప్తా, ప్రధాన కార్యదర్శి శేఖర్ గుప్తా, కోశాధికారి సర్వేశ్వర్ గుప్తా, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ గుప్తా, మధుమోహన్ గుప్తా, రమేష్, సుబ్బారాజు, రఘు, మహిళా విభాగం అధ్యక్షులు ఇంద్రాణి గుప్తా, ప్రధాన కార్యదర్శి విజయలక్ష్మి, కోశాధికారి మాణికె అరుణ, కార్యవర్గ సభ్యులు సురేష్, విజయ్‌రావు, మహేందర్, వేణు, విశ్వనాథం, రజనికాంత్ గుప్తా పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చింతల నందకిశోర్ గుప్తా

రాజేంద్రనగర్ నవజ్యోతి యూత్ క్లబ్ కమిటీ ఏకగ్రీవం

రాజేంద్రనగర్: రాజేంద్రనగర్ నవజ్యోతి యూత్ క్లబ్ కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వేముల వెంకటేశం, ప్రధాన కార్యదర్శిగా ఎస్.వెంకటేశం (భోజిరెడ్డి), కోశాధికారిగా జి.వేణుగోపాల్, ఉపాధ్యక్షులుగా మంగలారం శ్రీనివాస్, ఎస్.గంగాధర్, సంయుక్త కార్యదర్శిగా ఎం.వినయ్ కుమార్, కార్య నిర్వాహక కార్యదర్శిగా ఎం.శ్రీనాథ్, క్రీడల కార్యదర్శులుగా వి.లక్ష్మణ్ దాస్ (బంటి), ఎం.కార్తీక్, సాంస్కృతిక కార్యదర్శులుగా ఎం.శ్రీకాంత్, ఎం.సాయి సందీప్, ఉప కోశాధికారిగా జి.శ్రీనివాస్ నియమితులయ్యారు. నూతన కమిటీని క్లబ్ వ్యవస్థాపక సభ్యులు జంగయ్య, మాజీ అధ్యక్షులు జగదీశ్వర్, నయీమ్, యాదగిరి, ఈశ్వర్, గోపాల్, పద్మారావు, భీమయ్య ఆధ్వర్యంలో ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ క్లబ్ పూర్వ అధ్యక్షుడు డాక్టర్ ఎస్.అమరేందర్, ప్రధాన కార్యదర్శి ఎం.నాగభూషణం పాల్గొన్నారు.



రాజేంద్రనగర్ నవజ్యోతి యూత్ క్లబ్ కమిటీ సభ్యులు

జూకల్ స్టేషన్‌కు మొదటి గూడ్స్ రైలు రాక..

శంషాబాద్ రూరల్: మండల పరిధిలోని జూకల్ శివారులో ఏర్పాటు చేసిన గూడ్స్ రైలు అల్టింగ్ స్టేషన్‌కు మొదటిసారి సోమవారం సిమెంట్ లోడ్‌తో గూడ్స్ రైలు చేరుకుంది. నాగపూర్ నుంచి ఏసీసీ సిమెంట్‌ను తీసుకురాగా.. రైలు నుంచి లారీల్లో సిమెంట్‌ను తరలిస్తున్నారు. ఉందానగర్–తిమ్మాపూర్ రైల్వే స్టేషన్‌ల మధ్య ఈ అల్టింగ్ స్టేషన్‌ను ఏర్పాటు చేశారు. గతంలో గూడ్స్ రైళ్లు తిమ్మాపూర్ వద్ద ఆగి సరుకులను చేరవేసేవి. కొత్తగా జూకల్ శివారులోని పిల్లోనిగూడ–పాల్మాకుల రైల్వే గేటు సమీపంలో ఈ స్టేషన్‌ను ఏర్పాటు చేశారు.



జూకల్ స్టేషన్‌లో సిమెంట్‌ను అన్‌లోడ్ చేస్తున్న దృశ్యం

ఆలోచింపజేసిన ‘క్వశ్చన్’ స్ట్రీట్ ప్లే

రాయదుర్గం: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో నిర్వహించిన ‘క్వశ్చన్’ స్ట్రీట్ ప్లే అందరినీ ఆలోచింపజేసింది. గచ్చిబౌలిలోని హెచ్‌సీయూలో ప్రోగ్రెసివ్ థియేటర్ గ్రూప్ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం నుంచి రాత్రి వరకు మూడుచోట్ల ప్రదర్శన నిర్వహించారు. ముఖ్యంగా రైతుల ఆత్మహత్యలు, నిరుద్యోగ సమస్య, ప్రైవేట్ విద్యాసంస్థలు పెరగడం, ఇతర ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించాల్సిన అవసరం ఉన్నా ఎవరూ ముందుకు రాకపోవడంతోనే ప్రభుత్వాలు ఇష్టారాజ్యంగా నిర్ణయాలు చేస్తూ పోతున్నాయని అవగాహన కల్పించారు. హెచ్‌సీయూ విద్యార్థులు అజయ్, పూజ, రూపమ్, పంకజ్, అనన్యతోపాటు పలువురు సభ్యులు ప్రదర్శనలో పాల్గొన్నారు. మొదట నార్త్ షాపింగ్ కాంప్లెక్స్, ఆ తర్వాత సౌత్ షాపింగ్ కాంప్లెక్స్, నార్త్ ఎల్ హెచ్ వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా కళాకారులను, దర్శకుడు జాన్ బషీర్‌ను పలువురు అభినందించారు.

ఘనంగా తులసీరామ్ జయంతి



నివాళులర్పిస్తున్న మాజీ కౌన్సిలర్ దయానంద్ తదితరులు

రాజేంద్రనగర్: మాజీ పార్లమెంటు సభ్యుడు వి.తులసీరామ్ జయంతి వేడుకలను రాజేంద్రనగర్‌లో సోమవారం ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ చౌరస్తాలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మాజీ కౌన్సిలర్ కొరని దయానంద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా తులసిరామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. దళితుల అభ్యున్నతికి తులసీరామ్ చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు పంబల రాజు, గొడుగు సంజీవ, పచ్చ నర్సింగ్, పతిరాజు, వేణు, మల్లేష్, రవీందర్, సుధీర్, నాని, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా స్వచ్ఛతా హీ సేవ ర్యాలీ



ర్యాలీలో పాల్గొన్న మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ తదితరులు



మణికొండ స్వచ్ఛతా హీ సేవ ర్యాలీలో ప్రజాప్రతినిధులు, అధికారులు, కార్మికులు

బండ్లగూడ: పరిసరాలను శుభ్రంగా ఉంచుకున్నప్పుడే ఆరోగ్యంగా ఉంటారని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ సూచించారు. స్వచ్ఛ సర్వేక్షన్–2023 స్వచ్ఛతా హీ సేవలో భాగంగా సోమవారం తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమీలో, హైదర్షాకోట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గౌతమ్ స్కూల్, భవానీ స్కూల్, ఎస్ఎంపీ స్కూల్, న్యూ లిటిల్ స్కాలర్స్ స్కూల్‌ల ఆధ్వర్యంలో ర్యాలీ, మానవహారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. టీఎస్‌పీఏ గేట్ నుంచి టీఎస్‌పీఏలోని కంపోస్ట్ యూనిట్ వరకు ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులకు కంపోస్ట్ తయారీపై అవగాహన, ప్లాస్టిక్ వాడకం నిషేధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీజీ సందీప్ శాండిల్యా, ఎస్పీ పీఎస్ఆర్ మూర్తి, కమిషనర్ శరత్‌చంద్ర, సీఐ మహేష్, కార్పొరేటర్ రాము, మేనేజర్ వేణుగోపాల్‌రెడ్డి, మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ రవి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ నరేష్, మెప్మా టీఎంసీ శ్రీలత, టీఎల్ఎఫ్ అధ్యక్షుడు మధుమతి, ఆర్పీలు, మహిళా సంఘాలు, బిల్ కలెక్టర్లు, శానిటరీ జవాన్లు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు, పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీలలో..

మణికొండ: మున్సిపాలిటీలలో స్వచ్ఛతను పాటిస్తేనే మనమంతా ఆరోగ్యంగా ఉండే అవకాశం ఉంటుందని ప్రతి ఒక్కరు అందులో భాగస్వాములు కావాలని మణికొండ మున్సిపల్ చైర్మన్ నరేందర్ ముదిరాజ్, నార్సింగి మున్సిపల్ చైర్‌పర్సన్ డి.రేఖ యాదగిరి అన్నారు. సోమవారం జంట మున్సిపాలిటీలలో మున్సిపల్ కార్మికులు, పలు పాఠశాలలో విద్యార్థులతో కలిసి ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మున్సిపాలిటీలలో ప్రధాన రోడ్లు, కాలనీల రోడ్లను పరిశుభ్రంగా ఉంచేందుకు మున్సిపాలిటీ కార్మికులు ప్రతిరోజూ శ్రమిస్తున్నారన్నారు. వారికి మనవంతు సహకారం అందించేలా చెత్తను ఎక్కడ పడితే అక్కడ పడేయొద్దన్నారు. ఈ సందర్భంగా నార్సింగి మున్సిపాలిటీ గండిపేటలో ఉత్తమ కార్మికులను సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో వైస్ చైర్మన్‌లు కె. నరేందర్‌రెడ్డి, జి.వెంకటేశ్‌యాదవ్, కమిషనర్‌లు కె. ఫల్గుణ్‌కుమార్, బి.సురేందర్‌రెడ్డి, కౌన్సిలర్‌లు, అన్ని విభాగాల అధికారులు, కార్మికులు, విద్యార్థులు పాల్గొన్నారు.